GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్



సంపుటి : 6 | సంచిక : 238 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం : ఏప్రిల్ 13-2024 | పేజీలు : 3

కాంగ్రెస్ గెలుపు కోసం...

రేవంత్ కొత్త స్ట్రాటజీ

- ఉమ్మడి నల్లగొండ జిల్లాపై ముఖ్యమంత్రి ఫోకస్
- అనుచరులకు టికెట్లు

టీ మీడియా, ఏప్రిల్ 13, నల్లగొండ బ్యూరో :

కాంగ్రెస్ కంచుకోట ఉమ్మడి నల్లగొండ జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్ ఫోకస్ పెట్టారా..? ఉమ్మడి జిల్లాలోని రెండు సిట్టింగ్ పార్లమెంటు స్థానాలపై రేవంత్ కొత్త స్ట్రాటజీని అమలు చేస్తున్నారా..? నల్గొండ జిల్లా కాంగ్రెస్ పై పట్టు కోసం రేవంత్ ప్రయత్నిస్తున్నారా..? అంటే ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే అదే అనిపిస్తోంది. అనుచరుడు చామల కిరణ్ కోసం రేవంత్ ఓ మెట్టు దిగినట్టు కనిపిస్తోంది.

పదేళ్లలో మోడీ వైఫల్య పాలన

మిగతా 3లో..

- ఉపాధి హామీ చట్టం పరిస్థితి సాక్ష్యం
- నిధులని సయితం నిలిపివేత..
- సీనియర్ పరిశోధకుడు చక్రధర్ బుద్ధ

టీ మీడియా, ఏప్రిల్ 13,న్యూఢిల్లీ :

మోడీ ప్రభుత్వం తన పదవీ కాలం ప్రారంభంలో యుపిఎ ప్రభుత్వ (2004-14) వైఫల్యాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ ఆర్ఇజిఎ)ను సాక్ష్యంగా పేర్కొంది.అయితే ఈచట్టం మూడు అంశాలతో తీవ్రంగా ప్రభావితమైందని లిబ్‌టెక్ ఇండియా సీనియర్ పరిశోధకుడు చక్రధర్ బుద్ధ పేర్కొన్నారు.

స్టాలిన్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చిన రాహుల్ గాంధీ

టీ మీడియా, ఏప్రిల్ 13,కోయంబత్తూరు:

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఈసారి ఎలాగైనా ఇండియా కూటమిని కేంద్రంలోకి అధికారంలోకి తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగా తమిళనాడులోని కోయంబత్తూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. శుక్రవారం సింగనళ్లూరులో ప్రచారం నిర్వహించిన ఆయన.. రాత్రి పొద్దుపోవడంతో విరామం తీసుకున్నారు. ఈ క్రమంలో పట్టణంలోని ఓ స్వీట్ షాప్‌లోకి వెళ్లి అక్కడున్నవారిని ఆశ్చర్యపరిచారు. డివైడర్ దాటుకుని రోడ్డుకు అవతలివైపున్న స్వీట్ దుకాణానికి వెళ్లిన ఆయన.. ఇక్కడ ఫేమస్ స్వీట్ ఏంటని అందులో ఉన్నవారిని అడిగారు. మైసూర్‌పాక్ అని చెప్పడంతో తమిళనాడు సీఎం స్టాలిన్ కోసం దానిని కొనుగోలుచేశారు. అనంతరం తనకు అత్యంత ఇష్టమైన గులాబ్ జామ్‌ను అక్కడే ఆరగించారు. షాపు సిబ్బందితో ఫొటోలకు ఫోజులిచ్చారు. అనంతరం సీఎం స్టాలిన్ నివాసానికి వెళ్లిన రాహుల్.. ఆయనకు మైసూర్‌పాక్ ఇచ్చి సర్‌ప్రైజ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.

చంద్రబాబుకు ఉన్నంత నెగిటివిటీ అనుభవం నాకు లేదు : సిఎం జగన్

టీ మీడియా, ఏప్రిల్ 13,మంగళగిరి (గుంటూరు) :

చంద్రబాబుకు ఉన్నంత నెగిటివిటీ అనుభవం తనకు లేదని ఎపి సిఎం జగన్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో కొనసాగుతోన్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర శనివారం మంగళగిరిలో జరిగింది. ఈ సందర్భంగా అక్కడి చేనేత కార్మికులతో ముఖ్యమంత్రి ముఖాముఖిగా సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ %్రా%. ఎన్నికల్లో ప్రజల బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకపోతే మళ్లీ మోసపోతామని సూచించారు. రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్న చంద్రబాబు విషయం జాగ్రత్తగా ఉండాలన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్న చంద్రబాబు గతంలో చేసిన అన్యాయాన్ని గుర్తుచేసుకోవాలని సూచించారు. గత చంద్రబాబు పాలనను చూశారనీ%్రా% 58 నెలల కాలంలో వైసిపి పాలనను చూశారనీ చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలకు సూచనలు తీసుకుంటున్నానని ముఖ్యమంత్రి తెలిపారు. చంద్రబాబుకు ఉన్నంత నెగిటివిటీ అనుభవం తనకు లేదన్నారు. చేనేత కార్మికులను కూడా చంద్రబాబు మోసం చేశారని ధ్వజమెత్తారు. నేతన్న నేస్తం పథకం కింద రూ.970 కోట్లు చేనేత కార్మికులకు అందించామన్నారు. మగ్గం ఉన్న ప్రతీ కుటుంబానికి చేయూతనిచ్చామన్నారు. నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.3706 కోట్లు ఖర్చు చేశామన్నారు. 1.06 లక్షల మందికి లబ్ధి జరిగిందని, గతంలో లంచాలు ఇస్తే కూడా సంక్షేమ పథకం అందని పరిస్థితి ఉండేదని సిఎం జగన్ చెప్పారు. పేదలకు ఇళ్ల పట్టాలు అందకుండా అడ్డుకున్నది చంద్రబాబేనని.. అందుకే ఓటు వేయాలని అడిగినప్పుడు చంద్రబాబును నిలదీయాలని ప్రజలను సిఎం జగన్ కోరారు.

అవినాష్ ఓడిపోతారని తెలిసే మారుస్తున్నారా ? : వైఎస్.షర్మిల

టీ మీడియా, ఏప్రిల్ 13,ముద్దనూరు (కడప) :

అవినాష్ ఓడిపోతారని తెలిసే మారుస్తున్నారా ? అని ఎపి పిసిసి అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నించారు. శనివారం ఉదయం వైఎస్ఆర్ జిల్లా ముద్దనూరులో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో షర్మిల మాట్లాడుతూ %్రా%. కడప ఎంపి అభ్యర్థిగా అవినాష్‌ను మారుస్తారనే వార్తలు వస్తున్నాయని, ఆయన్ను మారుస్తున్నారంటే సిబిఐ చెప్పింది నిజమేనని నమ్ముతున్నారా ? అని ప్రశ్నించారు. ప్రజలు ఓట్లు వేయరని.. అవినాష్ ఓడిపోతారని తెలిసే మారుస్తున్నారా ? అని ప్రశ్నించారు. హత్యా రాజకీయాలను ఎందుకు ప్రోత్సహిస్తున్నారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపి గా వైఎస్ బిడ్డ కావాలో.. హంతకుడు కావాలో ప్రజలే తేల్చుకోవాలని షర్మిల అన్నారు.

ఎన్డీఏ పాలనలో ప్రమాదకరస్థాయికి భారతదేశం

- అభద్రతా భావంతోనే జీప్ దుశ్చర్యలు
- ఓటమి భయంతోనే ఈడీ, సీబీఐ దాడులు
- సీపీఐ (ఎం) పాలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

టీ మీడియా, ఏప్రిల్ 13,ఖమ్మం:

గత పదేళ్ల నుంచి అధికారంలో ఉన్న బీజేపీ, ఎన్డీఏ కూటమిని గద్దె దించడమే ప్రధాన ఎజెండాగా పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ (ఎం), ఇండియా కూటమి ముందుకెళ్తుందని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు స్పష్టం చేశారు. దేశాన్ని ప్రమాదకరస్థాయికి మోడీ ప్రభుత్వం తీసుకెళ్లిందన్నారు. ఎన్డీఏ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తే భారతదేశ రాజ్యస్వభావమే పూర్తిగా మారిపోతుందన్నారు. ఈ ఎన్నికల్లో ఓ ప్రధాన భూమికను నిర్వహించాలని మార్క్సిస్టు పార్టీ నిర్ణయించిందన్నారు. మోడీ, కార్పొరేట్‌శక్తులు, వారి అనుకూల మీడియా దేశంలో కృత్రిమ వాతావరణాన్ని సృష్టించాలని ప్రయత్నం చేస్తున్నాయన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన శనివారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి రాఘవులు మాట్లాడారు. బీజేపీకి 370, ఎన్డీఏకు 400కు పైగానే సీట్లు వస్తాయని అనుకూల కార్పొరేట్ మీడియా. సంస్థలు సర్వేలు చేసినట్లు ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా తమ కీర్తి ప్రతిష్టలు పెరిగాయని అంతర్జాతీయ మీడియా సంస్థల ద్వారా బీజేపీ ప్రచారం చేయిస్తుందన్నారు. గోబెల్స్ ప్రచారం తప్ప ఇందులో వాస్తవం లేదన్నారు. ఊదరకొట్టి లేనిది ఉన్నట్టు ప్రచారం చేయిస్తే ఈ దుష్ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఓట్లు వేస్తారనే ఆశతో బీజేపీ ఉన్నట్టు కనిపిస్తోందన్నారు. గెలుస్తామని ఇంత గట్టి విశ్వాసం ఉంటే ప్రతిపక్ష రాజకీయ పార్టీల ప్రముఖులు, ముఖ్యమంత్రులు కేజ్రీవాల్, హేమంత్ సోరైన్ లాంటివారిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఎక్కడన్నా ఎవరన్నా బీజేపీకి ప్రమాదకరంగా ఉన్నారంటే ఈడీ వెళ్లి దాడులు చేస్తుందన్నారు. రాజకీయంగా వీరు తమకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ప్రజలు ఓట్లు వేయరనే భయంతోనే బీజేపీ ఎన్నికల ముందు ఈ అరెస్టులు చేయిస్తుందన్నారు. మాట వరసకు అవినీతిపరులనుకున్నా ఎన్నికలయ్యాక అరెస్టు చేయొచ్చు కదా? అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ(ఎం) పార్టీ ఖాతాల లెక్కలు చెప్పలేదని 'ఫెనాల్టీల మీద ఫెనాల్టీలు 2014 సంవత్సరం నుంచి వేసి కాంగ్రెస్ రూ. 1700 కోట్లు, కేరళలో సీపీఐ(ఎం) పార్టీ గ్రామశాఖ అకౌంట్లో రూ.కోటి ఉంటే వాటిని లెక్కల్లో చూపలేదని ఫెనాల్టీగా రూ.16 కోట్లు చెల్లించాలని నోటీసులు ఇచ్చారని తెలిపారు. దీనిపైనా కోర్టు స్టే ఇచ్చిందన్నారు.

అభద్రతా భావంలో ఎన్డీఏ

బీజేపీ, ఎన్డీఏ పూర్తి అభద్రతా భావంలో పడిపోయి వ్యతిరేకంగా మాట్లాడే ప్రతిపక్ష పార్టీల నేతలపై కేసులు పెడుతూ.. భయభ్రాంతులకు గురిచేస్తూ తరఫున పోటీ చేస్తున్న కేరళ రాష్ట్ర ఆర్థికమంత్రి థామస్ ఐజాక్ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆర్బీఐ అనుమతితో విదేశాల నుంచి రూ. 6వేల కోట్ల మసాల బాండ్లు సేకరించి, విక్రయించారని విచారణ నిమిత్తం రావాల్సిందిగా ఈడీ నోటీసులు ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఐజాక్ కోర్టుకు వెళ్లడంతో ఎన్నికల తర్వాత విచారణ చేసుకోవచ్చుగా..? అని కోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. పార్టీ మారేలా బీజేపీ ఒత్తిడి చేస్తుందన్నారు. సీట్లు, ఓట్లు వచ్చేటట్టయితే ఇతర పార్టీల నేతలను మార్చించటం ఎందుకని? ప్రశ్నించారు. బీజేపీ, ఎన్డీ ఓ వాషింగ్ మిషన్ అయిపోయిందని, మురికి గుడ్డలు ఎక్కడెక్కడుంటే వాటిని తెచ్చుకుంటుందన్నారు. లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొన్న వైసీపీ ఎంపీ శ్రీనివాసులరెడ్డినిటీడీపీలో చేర్చుకుని ఎన్డీఏ కూటమి తరఫున టిక్కెట్ ఇవ్వడాన్ని ఏమనాలి? అని ప్రశ్నించారు. అవినీతిపరులను పోగు చేసి బీజేపీ గెలవాలని చూస్తుందని కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఈ దేశంలో ఎన్నికల బాండ్లు తీసుకోని ఏకైక పార్టీ సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు. నీతినిజాయితీ గురించి మాట్లాడే బీజేపీ ఎన్నికల బాండ్లు అత్యధికంగా తీసుకుందన్నారు.

క్విడ్‌ప్రో పద్ధతిలో ఎన్నికల బాండ్లు వస్తున్నాయని, ప్రపంచంలోనే అత్యంత అవినీతికి నిదర్శనం ఈ బాండ్లని సీపీఐ(ఎం) కోర్టులో కేసు వేసిందన్నారు. దానితోనే ఎన్నికల బాండ్లు చెల్లవని కోర్టు తీర్చు ఇచ్చిందన్నారు. ఇన్ని అవినీతికరచర్యలు చేసిన బీజేపీ అవినీతి గురించి మాట్లాడే హక్కు కోల్పోయిందన్నారు. అధికారం, ప్రతిపక్షంలో ఎవరుంటారనేది తమకు ముఖ్యం కాదన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం బతకాలని, దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

బ్రిటిష్‌వారి కాలం కంటే ఇప్పుడు భారతదేశంలో అసమానతలు ఎక్కువయ్యాయని ఫ్రాన్స్‌కు చెందిన ఓ సంస్థ తేల్చిందన్నారు. దేశంలో రాజ్యాంగ మౌలిక విలువలను రక్షించుకోవాలని, ప్రజలు ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని రాఘవులు పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ ప్రమాదం ముంచుకొస్తోందని, మతోన్మాద వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్రంలో ఒక్క ఎంపీ స్థానంకూడా గెలవకూడదనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. కాంగ్రెస్‌ను లౌకిక పార్టీగా అంగీకరిస్తున్నాం తప్ప ఆ పార్టీపై మోజు ఏమీ లేదన్నారు. తెలంగాణలో ఆ విజ్ఞత కాంగ్రెస్‌కు లేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబు, వై.విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వర్లు, చింతలచెర్వు కోటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో భార్యను చంపి పరారీ

- మోస్ట్ వాంటెడ్ జాబితాలో భారతీయుడు

టీ మీడియా, ఏప్రిల్ 13,న్యూఢిల్లీ :



తొమ్మిదేళ్లక్రితం అమెరికాలో ఓ హత్య ఘటన చోటుచేసుకుంది. భారత్‌కు చెందిన ఓ వ్యక్తి తన భార్యను అత్యంత కిరాతంగా కత్తితో పొడిచి చంపి పరారయ్యాడు. ఈ ఘటనలో నిందితుడైన భద్రేశ్ కుమార్ చేతన్‌భాయ్ పటేల్‌ను అగ్రరాజ్య ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ టాప్ టెన్ మోస్ట్ వాంటెడ్ జాబితాలో చేర్చింది. తాజాగా అతడి తలపై భారీ రివార్డును ప్రకటించింది. నిందితుడి ఆచూకీ తెలిపిన వారికి 2,50,000 డాలర్లు (అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.2 కోట్లకు పైమాటే) ఇస్తామని వెల్లడించింది. 2015 ఏప్రిల్ 12న మేరీల్యాండ్‌లోని హానోవర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. భద్రేశ్ పటేల్, అతడి భార్య పాలక్ స్థానికంగా ఉండే ఓ డోనట్ దుకాణంలో పని చేసేవారు. హత్య జరిగిన రోజున వీరిద్దరూ నైట్ షిఫ్ట్‌లో ఉన్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఆ దుకాణంలోని కిచెన్‌లో పనిచేస్తున్న పాలక్ దగ్గరకు అతడు వెళ్లి పలుమార్లు కత్తితో పొడిచాడు. అనంతరం అక్కడినుంచి పారిపోయాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఎఫ్‌బీఐ అధికారులు నిందితుడి కోసం తీవ్రంగా గాలించారు. హత్య అనంతరం తన అపార్ట్‌మెంట్‌కు వచ్చిన భద్రేశ్ కొన్ని వస్తువులు తీసుకుని న్యూజెర్సీ ఎయిర్‌పోర్టుకు వెళ్లినట్లు సీసీటీవీ దృశ్యాల్లో కన్పించింది. ఆ తర్వాత అతడి జాడలేదు. అప్పటినుంచి నిందితుడి కోసం గాలిస్తున్న ఎఫ్‌బీఐ.. 2017లో అతడిని టాప్‌టెన్ మోస్ట్ వాంటెడ్ జాబితాలో చేర్చింది. తాజాగా రివార్డు ప్రకటించింది. వీసా గడువు తీరడంతో పాలక్ భారత్ తిరిగి వెళ్లిపోవాలని నిర్ణయించుకుందట. ఇది నచ్చని ఆమె భర్త ఈ దారుణానికి పాల్పడి ఉంటాడని దర్యాప్తు అధికారులు ప్రాథమికంగా ధ్రువీకరించారు. నిందితుడు భద్రేశ్ కెనడా పారిపోయి ఉంటాడని లేదా భారత్‌కు తిరిగి వెళ్లి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

ఆరబిందో సంస్థను బెదిరించిన కె. కవిత

- కోర్టుకు తెలిపిన సిబిఐ

టీ మీడియా, ఏప్రిల్ 13,న్యూఢిల్లీ :

ఆప్ పార్టీకి రూ. 25 కోట్లు చెల్లించాలని బిఆర్ఎస్ నేత కె. కవిత అరబిందో ఫార్మా సంస్థను బెదిరించారని సిబిఐ శనివారం ప్రత్యేక కోర్టుకు తెలిపింది. లేదంటే దేశ రాజధాని ఢిల్లీ సహా తెలంగాణలో వ్యాపారం దెబ్బతింటుందని బెదిరించినట్లు ఆరోపించారు. ఢిల్లీ ప్రభుత్వ లిక్కర్ పాలసీ కింద సంస్థకు ఐదు రిటైల్ జోన్‌లు కేటాయించాలంటే రూ. 25 కోట్లు చెల్లించాల్సిందేనని అరబిందో ఫార్మా ప్రమోటర్ శరత్ చంద్రను కోరారని పేర్కొంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) విచారిస్తున్న ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో శరత్ చంద్ర అప్రూవర్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు సిబిఐ ఆయనపై చార్జిషీటు నమోదు చేయలేదు. తనకు ఢిల్లీ ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయని, లిక్కర్ వ్యాపారంలో ఆయనకు సాయం అందిస్తానని కవిత హామీ ఇచ్చారని ప్రత్యేక జడ్జి కావేరీ బవేజాకు సిబిఐ తెలిపింది. హోల్‌సేల్ వ్యాపారానికి రూ. 25 కోట్లు, రిటైల్ జోన్‌కు రూ. 5 కోట్లు ఆప్ పార్టీకి ముందస్తుగా నగదు చెల్లించాలని, అలాగే తన సహచరులు అరుణ్ ఆర్ పిళ్లై, అభిషేక్ బోయినపల్లి, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ప్రతినిధి విజరు నాయర్‌లకు కూడా అంతే మొత్తం చెల్లించాలని కవిత చెప్పారని సిబిఐ పేర్కొంది. 2021 మార్చి, మే నెలల్లో పిళ్లై, బోయినపల్లి, గోరంట్ల బుచ్చిబాబులు ఢిల్లీలోని ఒబెరారు హోటల్‌లో విజరు నాయర్ సహకారంతో లిక్కర్ పాలసీలోని నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకున్నారని సిబిఐ తెలిపింది. ఇందు కోసం అరబిందో రియాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రై.లి 2021 మార్చిలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ (సిఎస్ఆర్) కింద కవితకి సంబంధించిన ఎన్‌జిఒ తెలంగాణ జాగృతికి రూ. 80 కోట్లు చెల్లించిందని సిబిఐ ఆరోపించింది.

స్పీకర్ "శ్రీపాద రావు కు" ఘననివాళులు

టీ మీడియా, ఏప్రిల్ 13 గోదావరిఖని ప్రతినిధి:

స్వర్గీయ స్పీకర్ శ్రీపాదరావు 25వ వర్ధంతి పురస్కరించుకొని, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో శనివారం స్వర్గీయ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో సేవకుడిగా, నాయకుడిగా, కర్తకుడిగా, చెరగని ముద్ర వేసి ఆజాత శత్రువు స్పీకర్ శ్రీపాదరావు, ప్రజల్లో ఒక్కడిగా, ప్రజల హృదయాల్లో దేవుడిగా మిగిలిన ఏకైక నాయకులు శ్రీపాదరావు ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలని, ఆదర్శవంతమైన జీవితాన్ని ఎందరికో మార్గదర్శకంగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తిత్వం కేవలం ఆయన సొంతమని శ్రీపాదరావు ఆశయాలను నేటి భవిష్యత్ తరాలకు వారి రాజకీయ వారసులైన ప్రస్తుత ఐటి, పరిశ్రమల శాఖ,శాసనసభ వ్యవహారాల శాఖ, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు తండ్రి బాటలోనే తనయుడు అనే మాదిరిగా ప్రజాసేవకై నిరంతరం కృషి చేస్తూ, రామగుండం నియోజకవర్గం లో వారిని ఆదర్శంగా తీసుకొని రామగుండం అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని, స్వర్గీయ శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తామని, ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి దివంగత నాయకులు కాక వారసులు గడ్డం వంశీకృష్ణ తో పాటు పాల్గొని పలువురికి అన్నదాన వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు, ఆయా విభాగాల అధ్యక్షులు, ప్రముఖ నాయకులతో పాటు కార్యకర్తలు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

టీ మీడియా, ఏప్రిల్ 13,గోదావరిఖని ప్రతినిధి: రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్యాల పల్లి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సోప్పరి ఓదెలు(42) అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం పాలకుర్తి మండలం మల్యాల వద్ద లారీ ఢీకొట్టడంతో మృతుడు అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. కాగా మృతుడు ఓ ప్రైవేట్ యూట్యూబ్ ఛానల్ లో వీడియో జర్నలిస్టుగా పనిచేస్తున్నాడని, గతంలో మాజీ ఎమ్మెల్యే తర్వాత వీడియో గ్రాఫర్ గా కూడా పనిచేశాడని దురదృష్టవశాత్తు ప్రమాదం జరగడంతో మృత్యువాత పడ్డాడని తెలిపారు.

బోగస్ ఓట్ల ఆరోపణపై స్పందించిన ఓవైసీ

టీ మీడియా, ఏప్రిల్ 13,హైదరాబాద్:

హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో ఆరు లక్షల బోగస్ ఓట్లు ఉన్నట్లు బీజేపీ అభ్యర్థి కే మాధవీ లత ఆరోపించారు. ఆ ఆరోపణలను ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. ఓటరు జాబితా గురించి ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అందులో తన పాత్ర ఏమీ లేదన్నారు. ఓటరు జాబితాలో కొత్త పేర్లను జోడించడం, తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం లాంటివన్నీ ప్రతి ఏడాది ఎన్నికల సంఘం చూసుకుంటుందన్నారు. ఈసీకి తానేమీ హెడ్‌ను కాదు అని ఓవైసీ అన్నారు. బోగస్ ఓట్లతో ఓవైసీ గెలుస్తారని మాధవీ లత కామెంట్ చేసిన నేపథ్యంలో ఓవైసీ స్పందించారు. బోగస్ ఓట్లు అంటే అది ఎన్నికల సంఘాన్ని అవమానించడమే అవుతుందని అన్నారు. ఇలా మాట్లాడి హైదరాబాదీ ఓటర్లను అవమానిస్తున్నారని, ఇక్కడ దళిత, వెనుకబడి, మైనార్టీ ముస్లింలు, క్రిస్టియన్ ఓటర్లు ఉన్నారని, అందరి ఓట్లతోనే ఎంఐఎం విజయం సాధిస్తోందన్నారు.

జెఎంఆర్ ట్రస్ట్ సేవలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే

- అడ్లూరి లక్ష్మణ్ కుమార్

టీ మీడియా, ఏప్రిల్ 13, ఎండపల్లి :

ఎండపల్లి మండలంలొని కొత్తపేట గ్రామంలో జెఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివెంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ.. ట్రస్ట్ సభ్యులు చలివెంద్రాన్ని ఏర్పాటు చేయడం చాల గొప్ప కార్యక్రమం అని ఎండలో వచ్చే ప్రయాణికులకు కానీ పనులకు వెళ్ళివచ్చే ప్రతి ఒక్కరికి దాహం తీర్చడానికి ఈ చలివెంద్రం ఎంతో తొడ్పడుతుందని, ప్రతి ఒక్కరు సామాజిక సేవలో పాల్గొనాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళను మంటల్లోకి నెట్టేసిన వైసిపి నేత

టీ మీడియా, ఏప్రిల్ 13,గాజువాక (విశాఖ) :

ఖాళీ స్థలం విషయంలో వైసిపి నాయకుడికి, స్థానిక మహిళకు మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో వైసిపి నేత సదరు మహిళను మంటల్లోకి నెట్టేయడంతో ఆమెకు గాయాలయ్యాయి. ఈ ఘటన విశాఖ గాజువాకలో జరిగింది. న్యూపోర్టు సిఐ దాలిబాబు తెలిపిన వివరాల ప్రకారం %శా% గాజువాక 65వ వార్డు బానోజితోటలో రాధ (35) నివాసం ఉంటోంది. ఆమె ఇంటి పక్కన కొంత ఖాళీ స్థలం ఉండగా.. శుక్రవారం వైసిపి నాయకుడు లోకనాథం అక్కడ చెట్లు నరికి అగ్గి పెట్టాడు. దీంతో రాధ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ స్థలం తనదని.. ఇక్కడికి ఎందుకు వచ్చారంటూ అతడిని నిలదీసింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరగడంతో లోకనాథం ఆమెపై చేయి చేసుకున్నాడు. చెట్టు కాలుతున్న మంటల్లోకి తోసేయడంతో ఆమె చేతులు, ముఖానికి గాయాలయ్యాయి. ఈ మేరకు బాధితురాలు న్యూపోర్టు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రస్తుతం రాధ కేజీహెచ్‌లో చికిత్స పొందుతోంది. మరోవైపు లోకనాథం తాను ఆ సమయంలో సంఘటనా స్థలంలో లేనని చెబుతున్నాడు. కొద్దిరోజులుగా ఆమె తనపై కక్ష పెట్టుకుని ఫిర్యాదు చేస్తోందని ఆరోపించాడు. దీనిపై సీఐను సంప్రదించగా.. ఫిర్యాదు అందిందని, విచారణ చేపట్టినట్లు చెప్పారు. ఖాళీ స్థలంపై గత కొన్నాళ్లుగా ఇరువురి మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం.

అయితే మోడీ.. తప్పితే ఈడీ..

-ఇదేనా బీజేపీ రాజకీయం..? నిప్పులు చెరిగిన కేసీఆర్

టీ మీడియా, ఏప్రిల్ 13, రంగారెడ్డి : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఈ పదేండ్లలో ప్రజల్లో భావోద్వేగాలు పెంచడం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదు. అయితే మోడీ.. తప్పితే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? అని కేసీఆర్ నిలదీశారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ దేశంలో బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉంది. భావోద్వేగాలు పెండచం తప్ప, మతపిచ్చి లేపడం తప్ప, ఏదన్న మంచి పని జరిగిందా..? పెట్రోల్ ధర ఏంది.. డిజీల్ ధర ఏంది..? దేశంలో ఏం జరుగుతంది. మా పార్టీలో జాయిన్ అవుతావా లేదా జైలుకు పోతావా..? అయితే మోడీ.. తప్పిదే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? ఇదేనా దేశాన్ని ముందకు తీసుకుపోయే పద్ధతి..? ఇదేనా ప్రజాస్వామ్యాన్ని ఎక్కడికక్కడ పాతరేసే పద్ధతి..? అంటూ కేసీఆర్ బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీశారు.

బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి..? దేని కోసం ఓటు వేయాలి..?

గుడ్డిగా ఓటు వేయొద్దు. చాలా ఇబ్బందులు వస్తాయి. బీజేపీ చరిత్ర మీరు చూడలేదా..? ఒక్క మాట ఆలోచించాలి. ఈ బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లలో దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేసింది. మెడికల్ కాలేజీలు తెలంగాణకు మంజూరు చేయాలని నేను 100 ఉత్తరాలు రాశాను. ఒక్క కాలేజీ ఇవ్వలేదు. అలాంటి బీజేపీకి ఒక్క ఓటు ఎందుకు వేయాలి. కేంద్రంలో ఉన్న చట్టం ప్రకారం ఒక రాష్ట్రంలో ఎన్ని జిల్లాలు ఉంటే అన్ని జిల్లాలకు ఒకటి చొప్పున నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి. అలా మనకు 23 కొత్త నవోదయ పాఠశాలలు రావాలి. వీటి కోసం వంద యాభై ఉత్తరాలు రాశాను. స్వయంగా అడిగాను. కానీ ఇవ్వలేదు. చట్టాన్ని ఉల్లంఘించిన బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి..? దేని కోసం ఓటు వేయాలి..? అని కేసీఆర్ ప్రశ్నించారు.

మత పిచ్చిలో పడి ఓట్లు వేస్తే మనం పిచ్చి లేసి పోతాం తప్ప మన అవసరాలు తీరవు..నా మెడ మీద కత్తి పెట్టి రాష్ట్రానికి నిధులు బంద్ చేస్తా.. సంవత్సరానికి రూ. 5 వేల కోట్లు గుంజుకుంటా.. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలన్నాడు మోడీ. నా ప్రాణం పోయినా మీటర్లు పెట్టను అని చెప్పాను. నేను మీటర్లు పెట్టలేదు. ఆనాడు ఏడాదికి రూ. 5 వేల కోట్లు కోసిండు మోడీ. అలా రూ. 30 వేల కోట్ల నష్టం వచ్చింది. రైతాంగాన్ని కాపాడుకోవాలని, వారి బాధలు తెలుసు కాబట్టి, కరెంట్ అవసరం కాబట్టి వాళ్ల మీద భారం పడొద్దని మీటర్లు పెట్టలేదు. ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే మాకు ఓటేసిండ్రు మీటర్లు పెట్టండి అంటరు. మీటర్లు రావొద్దు అంటే ఓటు వేయొద్దు.. బీజేపీని నేలకేసి గుద్దాలి. అప్పుడే మనకు సరైన తెలివి ఉన్నట్టు.. రాజకీయ పరిజ్ఞానం ఉన్నట్టు. దయచేసి ఆలోచించండి. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎక్కడికక్కడ కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం కొన్నాం. మీ బ్యాంకుల్లో డబ్బులు వేశాం. దళారీల బాధ లేకుండా మద్దతు ధర ఇచ్చాం. ధాన్యం ఎక్కువ పండింది కొనాలని ఢిల్లీలో ధర్నా చేశాం. నూకలు తినమని చెప్పినందుకు బీజేపీకి ఓట్లు వేయాల్నా..? మన ఏడు మండలాలు తీసుకుని ఆంధ్రాకు అప్పగించింది. ఏడాదికి 300 మెగావాట్ల కరెంట్ అందించే సీలేరు ప్రాజెక్టులను ఆంధ్రాకు అప్పగించింది. ఐటీఐఆర్‌ను రద్దు చేసింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టలేదు. ఏ వర్గానికి న్యాయం జరగలేదు. మత్తులో, మతంలో పడి.. పిచ్చిలో పడి ఓట్లు వేస్తే మనం పిచ్చి లేసి పోతాం తప్ప మన అవసరాలు తీరవు. ఉద్యోగాలు రావు. దేశంలో 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మొండి బీజేపీ ప్రభుత్వం దాన్ని నింపడం లేదు. గుడ్డి కన్ను మూసిన ఒక్కటే తెరిచిన ఒక్కటే. బీజేపీ ఓటు వేసిన ఒక్కటే వేయకున్న ఒక్కటే అని కేసీఆర్ పేర్కొన్నారు.

బాబాయ్ వర్సెస్ అబ్బాయి..

- ఎన్నికల ప్రచారంలో ఇరుపార్టీల జోరు

టీ మీడియా, ఏప్రిల్ 13,మహబూబ్ నగర్ బ్యూరో :

ప్రస్తుతం ఎన్నికలు అనేక ఆసక్తికర పరిణామాలకు వేదికలవుతున్నాయి. బంధుత్వాలు, బంధాలు మరచి ప్రజాక్షేత్రంలో నువ్వా.. నేనా అంటున్నారు నేతలు. అలాంటి ఆసక్తికర పరిణామాలకు పాలమూరు పార్లమెంట్ పోరు వేదికయ్యింది. బాబాయ్ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటే.. అబ్బాయ్ మాత్రం ఆయనకు వ్యతిరేకంగా ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి కోసం పనిచేస్తున్నారు. ఎవరా బాబాయ్, అబ్బాయ్ పూర్తి వివరాలు తెలుసుకుందాం. పార్లమెంట్ ఎన్నికల వేళ పాలమూరులో ఆసక్తికరమైన రాజకీయపరిణామాలకు చోటుచేసుకుంటున్నాయి. బాబాయ్ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటే.. అబ్బాయ్ మాత్రం ఆయనకు వ్యతిరేకంగా ఇంకో పార్టీలో పనిచేస్తున్నారు. నేరుగా ప్రత్యర్థులు కాకపోయిన బాబాయ్?కు వ్యతిరేకంగా అబ్బాయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. సిట్టింగ్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి మరోసారి గులాబీ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. అయితే ఆయన సొంత అన్న కుమారుడు మన్నే జీవన్ రెడ్డి మాత్రం కాంగ్రెస్?లో చేరి బాబాయ్?కు వ్యతిరేకంగా ప్రచారానికి సిద్ధం అవుతున్నారు. మన్నే జీవన్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందువరకు బీఆర్ఎస్?వైపే ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున టికెట్ సైతం ఆశించారు. అయితే ఎన్నికల ఫలితాల అనంతర పరిణామాలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవలే జరిగిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ సైతం చేశారు. ప్రస్తుతం ఆ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే గత ఎంపీ ఎన్నికల్లో బాబాయ్ గెలుపు కోసం కీలక పాత్ర పోషించిన అబ్బాయ్ ఇప్పుడు ప్రత్యర్థి పార్టీ వైపు ఉండడం గమనార్హం. రేపో మ

కాంగ్రెస్ లో చేరిన భాజపా అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్ రెడ్డి

టీ మీడియా, ఏప్రిల్ 13, వనపర్తి బ్యూరో :



మక్తల్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ మాదిరెడ్డి జలంధర్ రెడ్డి భాజాపాకు రాజీనామా చేసిన సంగతి అందరికీ తెలిసిన విషయమే కాగా శనివారం రోజు ఆయన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ప్రస్తుత పార్లమెంట్ అభ్యర్థి అయిన చల్లా వంశీచందర్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ లో చేరడం జరిగింది. రానున్న రోజుల్లో మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపుకు ముందుండి అందరితో కలిసి సమన్వయంగా పని చేస్తానని తెలియజేశారు.

ప్రజల ఆశీస్సులే శ్రీరామరక్ష అంటున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

టీ మీడియా, ఏప్రిల్ 13, వనపర్తి బ్యూరో

: ప్రజల వద్దనే ఉంటూ ప్రజల సమస్యలపై నిరంతరం అభివృద్ధి కృషి చేస్తానని మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి టీ మీడియాతో వెల్లడించారు. ఏ ఇంటికి ఆపద వచ్చినా పెద్దకొడుకులా ముందుండి నిలబడతానని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలబెడతానని ఏ ఎమ్మెల్యే చేయని విధంగా మక్తల్ లోనే ఉంటూ ప్రతిని త్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వారికి అండగా నిలబడతానని తెలియజేశారు. మక్తల్ నియోజకవర్గంలో నన్ను ఏ విధంగా ఆదరించి గెలిపించారో అదేవిధంగా రానున్న రోజుల్లో పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చెయ్యనున్న శ్రీ చల్ల వంశీచందర్ రెడ్డి ని ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని మక్తల్ నియోజకవర్గం ప్రజలను కోరడం జరిగింది.

మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయం

- బిజెపి జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్

టీ మీడియా, ఏప్రిల్ 13, పటాన్చెరువు:

పట్టణం లో అంబేద్కర్ కాలనీలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి ఏం రఘునందన్ రావు గెలుపు కోసమై స్థానిక అంబేద్కర్ కాలనీలో పోచమ్మ ఆలయం దగ్గర పూజలు నిర్వహించి ఇంటింట ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసి పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఎం రఘునందన్ రావు ను గెలిపించాలని ఇంటింటా కరపత్రం ఇస్తూ వారిని కోరడం జరిగింది ప్రతి నిరుపేదకు కూడా ఉచిత బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది అదేవిధంగా కరోనా సమయంలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న వారికి ఫ్రీ వ్యాక్సిన్ అందించడం జరిగింది ప్రతి ఆడపిల్ల కోసం భేటీకో బచావో భేటీకు పడావు సుకన్య సమృద్ధి లాంటి ఎన్నో పథకాలను పెట్టి ఆడపడుచులకు అండగా నిలిచింది నరేంద్ర మోడీ ఈ ఆడపడుచు కన్నీరు పెట్టొద్దని ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలిండర్ ఇచ్చిన ఘనత మోడీది ఎన్నో సంవత్సరాలుగా అయోధ్య రామాలయాన్ని నిర్మించి కానుకగా ఇచ్చింది భారతీయ జనతా పార్టీకాబట్టి కచ్చితంగా ఈసారి భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా మాజీజిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత బిజెపి సీనియర్ నాయకులు న్యాయవాది యం.రామ్మోహన్ జగ్గా సునీత సరిత నాగమణి సుజాత గిరిజా మంగమ్మ రమ కళ్యాణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

వికలాంగుల సమస్యలను పరిష్కరిస్తాను

ఎన్పీఆర్డి నూతన అధ్యక్షురాలు శాంతి

టీ మీడియా, ఏప్రిల్ 13, వనపర్తి బ్యూరో :

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పీఆర్డి ఇండియా నూతన అధ్యక్షురాలుగా శాంతిని ఎన్నుకోవడం జరిగింది. ఘణపురం మండల కేంద్రంలో శనివారం దొంతి కుంట తండా గ్రామపంచాయతీలో గ్రామ అధ్యక్షురాలు శాంతిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ యొక్క బాధ్యత చెప్పినందుకు జిల్లా అధ్యక్షుడు జనార్దన్, కార్యదర్శి విజయ్, మహిళా కార్యదర్శి అన్నపూర్ణ, రాప్లి, సుశీల కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వికలాంగుల సమస్యల పైన అధికార దృష్టికి తీసుకెళ్లి వాళ్ల ప్రతి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృతజ్ఞతానని నూతన అధ్యక్షురాలు శాంతి తెలిపారు.



హస్తం గూటికి సంగారెడ్డి బీజేపీ ఇంచార్జ్ పులిమామిడి రాజు

- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక
- పాల్గొన్న ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ అభ్యర్థి నీలం మధు

టీ మీడియా, ఏప్రిల్ 13, సంగారెడ్డి :

నియోజకవర్గ ఇన్చార్జి పులి మామిడి రాజు హస్తం గూటికి చేరారు. ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి చేరుకున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి పులి మామిడి రాజుకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చేవారికి వెల్కమ్ చెబుతుందన్నారు. బిజెపి నుంచి కాంగ్రెస్ లో చేరిన పులి మామిడి రాజును సీఎం అభినందించారు.

దీపాదాస్ మున్షీతో భేటీ..

అంతకుముందు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షి గారిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కలిశారు. కొద్దిసేపు ఆమె పార్టీ వ్యవహారాలపై నీలం మధు, పులి మామిడి రాజుతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు సమక్షంలో పులి మామిడి రాజుకు దీపాదాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి ఉన్నారు, గత అసెంబ్లీ ఎన్నికలలో సంగారెడ్డి నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచిన పులి మామిడి రాజు ఈ ఎంపీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.

పాఠశాల కు సౌండ్ సిస్టమ్ ను అందించిన పూర్వ విద్యార్థులు

టీ మీడియా, ఏప్రిల్ 13, చిన్నంబావి:

చిన్నంబావి మండలం లోని పెద్దమార్ గ్రామం లో ప్రాథమిక పాఠశాలకు 2000 - 2001 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు సౌండ్ సిస్టమ్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుకున్న పాఠశాల అభివృద్ధి కి శాయ శక్తుల కృషి చేస్తామని అన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి,ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో హరికిషన్ రెడ్డి,రాజు కుమార్ నాయుడు, శ్రీనివాసులు,సత్య నారాయణ, రాంబాబు,శివ రాముడు, కుపేందర్ నాయుడు,పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు, పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

పదేళ్లలో మోడీ వైఫల్య పాలన

మొదటిది బట్టెట్ కేటాయింపులు, రెండు సాంకేతిక మార్పులు . ముఖ్యంగా సరైన పర్యవేక్షణ లేకుండా మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్ఎంఎంఎస్)ను ప్రవేశపెట్టడంతో పలు సవాళ్లు ఎదురయ్యాయని తెలిపారు. ఎన్ఎంఎంఎస్ యాప్ కార్మికులకు వేతనాల చెల్లింపుల్లో అడ్డంకులు సృష్టించిందని అన్నారు. మూడవది. ఉపాధి పనుల గుర్తింపు, ప్రక్రియలో పారదర్శకత లోపించడం సహా పలు రాష్ట్రాలపై కేంద్రం ధోరణి ఆందోళన కలిగిస్తోందని వెల్లడించారు.

కరోనా సమయంలో పరిస్థితి

కరోనా సమయంలో ఈ చట్టానికి మరింత ప్రోత్సాహం అందింది. లాక్‌డౌన్ కారణంగా జీవనోపాధి కోసం లక్షలాది మంది కార్మికులు నగరాల నుండి గ్రామాలకు వలస వచ్చారు. నివేదిక ప్రకారం.. 2020-21, 2021-22 సంవత్సరాలలో దాదాపు 11 కోట్ల మంది కార్మికులు ఉపాధి చట్టంలో కార్మికులుగా చేరారు. 2006లో ఈ పథకం ప్రవేశపెట్టిన తర్వాత ఈ ఏడాదిలోనే కార్మికులు పెరగడం అత్యధికం. కరోనాకి ముందు 2020 ప్రారంభంలో ఏడాదికి ఈ పథకం కింద సగటున 60-75 లక్షల మంది కార్మికులు ఉపాధి పొందారు. బడ్జెట్ కేటాయింపులను కూడా కేంద్ర ప్రభుత్వం పెంచింది. 2020-21లో ఆల్‌టైమ్ గరిష్టంగా రూ.లక్ష కోట్లను కేటాయించింది. అయితే మరుసటి ఏడాదే బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధించడం గమనార్హం. 2021-22లో బడ్జెట్ కేటాయింపులు కేవలం రూ. 96,000 కోట్లుగా ఉన్నాయి. బడ్జెట్ కేటాయింపులు తగ్గడంతో కార్మికుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. ఆర్థిక సంవత్సరం 2024లో 8 కోట్ల మంది ఉపాధి చట్టం కింద పనిచేశారు. ఈ సంఖ్య కరోనా ముందు కన్నా అధికం. అదే సమయంలో కార్మికుల పనిగంటలు కూడా 2023 ఆర్థిక సంవత్సరం కన్నా అధికంగా ఉన్నాయి.

ఉపాధి హామీ కార్మికులు పెరగడమంటే (ఇప్పటికీ గణనీయమైన సంఖ్యలో ప్రజలు చిన్న ఉద్యోగాలు కోరడం) కరోనా తర్వాత కూడా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కోలుకోలేదని అర్థమని ప్రముఖ ఆర్థిక వేత్త అమిత్ బసోల్ పేర్కొన్నారు. దేశంలో ప్రజలకు ఉపాధి కల్పించడం కేంద్ర ప్రభుత్వ విధి. కానీ మోడీ ప్రభుత్వం కార్మికులకు పనిచూపకపోగా, బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధిస్తోంది. దీంతో కేంద్ర ప్రభుత్వం ప్రజలను బలవంతంగా పేదరికంలోకి నెట్టేస్తోంది.

ఎంజిఎన్ఆర్ఇజిఎలో సాంకేతిక మార్పులు

2014 నుండి ఎంజిఎన్ఆర్ఇజిఎలో కేంద్ర ప్రభుత్వం సాంకేతికతను పూర్తిగా మార్చివేసింది. ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ (ఎబిపిఎస్) నుండి యాప్ ఆధారిత హాజరుకి మారింది. పదేళ్లలో డ్రోన్ పర్యవేక్షణబీ డిజిటల్ జోక్యం అనేక రెట్లు పెరిగింది. ఈ మార్పుతో ప్రయోజనం కన్నా నష్టమే అధికంగా ఉందని కార్మికులు అంసతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చట్టంలో పారదర్శకత కోసం డిజిటల్ జోక్యం, సాంకేతికత తీసుకువచ్చినట్లు ప్రభుత్వం చెప్పినప్పటికీ.. వేతనాల్లో కోత విధించేందుకు ఈ విధానాన్ని ప్రవేశపెట్టిందని కార్మికులు వెల్లడిస్తున్నారు. అయితే డిజిటల్ జోక్యం యంత్రాంగం మార్పు ఈ చట్టాన్ని క్లిష్టతరం చేశాయని పలువురు కార్యకర్తలు, ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నిజమైన కార్మికులను తొలగించడం, వేతన చెల్లింపులు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నాయి.

నిధుల నిలిపివేత ..

పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) అధికారంలోకి రావడంతో అతిపెద్ద సమస్య ఎదురైంది. 2022 మార్చి 9 నుండి ఈ రాష్ట్రానికి నిధులు నిలిచిపోయాయి. పశ్చిమబెంగాల్‌లో పరిస్థితిని అంచనావేసేందుకు నిజ నిర్ధారణ కమిటీ ఆ రాష్ట్రంలో పర్యటించింది. ఈ పథకానికి నిధులు నిలిచిపోవడంతో పేదల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపిందని స్పష్టం చేశాయి. పనిచేసేందుకు కార్మికులు ముందుకువచ్చినప్పటికీ గతేడాది ఆర్థిక సంవత్సరంలో వారికి ఉపాధి చూపించలేదని కార్మికులు వెల్లడించినట్లు కమిటీ తెలిపింది. ఒకవేళ ఉపాధి పొందినా 12 రోజుల పనిని ఆరు రోజుల్లో చేయాల్సి వుంది. చాలా మంది కార్మికులు ముఖ్యంగా ఒంటరి మహిళలు వేతనాలు చెల్లించలేదని తెలిపారు. దీంతో జీవనో పాధిపై ప్రభావం పడిందని, భోజనం మానేయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ఒక్క పశ్చిమబెంగాల్‌లో మాత్రమే కాదని బిజెపియేతర రాష్ట్రాలన్నింటిలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

గడపగడపకు నరేంద్ర మోడీ సంక్షేమ ఫలాలు

- బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురామ్

టీ మీడియా, ఏప్రిల్ 13, వనపర్తి బ్యూరో :

వనపర్తి లో బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించి గెలిపించాలని పలు వార్డులలో లాభారటి సమృద్ధి అభియాన్ భాగంలో వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రామ్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి గడపగడపకి నరేంద్ర మోడీని యొక్క సంక్షేమ పథకాలు లభించిన ఇంటికి వెళ్లడం జరిగింది. వారు సంతోషంగా ఆహ్వానించి మేము ఈరోజు నరేంద్ర మోడీ ప్రధాని కావాలని ప్రజలు పెద్ద ఎత్తున కోరుకుంటున్నారు. ఆనాటి కాలంలో రావణాసురుడు వధించడానికి రాముడి ఎలా జన్మించాడో అదేవిధంగా పాకిస్తాన్ టెర్ర లిస్టులను అంతమొందించడానికి ఈనాటి కాలంలో నరేంద్ర మోడీ రాముని అవతారం ఎత్తినాడు అని చెప్పడం జరుగుతుంది. మా ఓటు తప్పకుండా నరేంద్ర మోడీకే ఓటు వేస్తాం భరత్ ప్రసాద్ అనే గెలిపిస్తాం అని పెద్ద ఎత్తున ప్రతి ఇంటి దగ్గర చెప్పడం జరుగుతుంది. ఏ కిరాణం షాపుకు వెళ్లిన కూరగాయలు, పూలు, పండ్లు వ్యాపారం దగ్గరికి వెళ్లిన ప్రతి దేశానికి నరేంద్ర మోడీ కావాలని తెలపడం జరుగుతుంది. చిరు వ్యాపారులు మున్సిపాలిటీలో నరేంద్ర మోడీ యొక్క రుణము పథకం తీసుకోవాలని పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము తెలిపినారు. 25, 26, 2, 33, 24 వార్డులలో ప్రతి ఇంటికి గడపగడపకు తిరగడం జరుగుతుంది. మైనార్టీలకు పీఎం విశ్వకర్మ కింద వనపర్తిలో మైనార్టీ సోదరులు చాలామంది అప్లై చేసుకోవడం జరిగింది. భారతదేశంలో మైనార్టీలకు సంక్షేమ పథకాలు ఇవ్వడం నరేంద్ర మోడీ యొక్క గొప్పతనం అని మైనార్టీ సోదరులకు తెలపడం జరిగింది. ఎక్కడ విన్న ఎవరి నోట విన్న భరత్ ప్రసాద్ అనే గెలిపించాలి నరేంద్ర మోడీని దేశ ప్రధాని చేయాలని ముచ్చటగా మూడోసారి 400 పై చిలుకలో సీట్లు వస్తాయని ప్రతి ఇంటి దగ్గర తెలపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ, బిజెపి చిత్తారి ప్రభాకర్, నాయకులు సూరి, రాజన్న సాగర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

జిపిఎల్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

టీ మీడియా, ఏప్రిల్ 13, చిన్నంబావి:

చిన్నంబావి మండలం లోని గూడెం గ్రామం లో శ్రీ రామనవమి పండుగ సందర్భంగా గూడెం ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మందడి చిదంబర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్ర శేఖర్ యాదవ్,లు పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల ఉల్లాసంగా ఉత్సాహంగా వుండటం తో పాటు క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి అని శరీర దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని వారు అన్నారు. అనంతరం క్రీడ కారులు మందడి చిదంబర్ రెడ్డి, చంద్ర శేఖర్ యాదవ్,తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులను ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు ఈదన్న యాదవ్,గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ నాయుడు, కురుమయ్య,వెంకటేశ్వరరావు,గ్రామ ఉప సర్పంచ్ గోపాల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు, తదితరులు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రాక

- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు

టీ మీడియా, ఏప్రిల్ 13, వనపర్తి బ్యూరో :

సోమవారం వనపర్తి జిల్లా కేంద్రం లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించనున్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ బూత్ అధ్యక్షుల సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా గత శాసనసభ ఎన్నికల్లో ముఖ్యమంత్రిని, ముఖ్యమంత్రి అభ్యర్థిని ఓడించి జాయింట్ కిల్లర్ పేరుగాంచిన కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి పాల్గొననున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి%ఉ% మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపుకై పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు కల్వకుర్తి అచ్చంపేట నాగర్ కర్నూల్ కొల్లాపూర్ వనపర్తి అలంపూర్ గద్వాల అసెంబ్లీ నియోజకవర్గాల బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొనే సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపు కోసమై తీసుకోవాల్సిన ఎన్నికల ప్రణాళికలు వాటిని క్షేత్ర స్థాయిలో అమలుపరిచేలా బూత్ కమిటీ అధ్యక్షులకు మార్గ నిర్దేశం చేయనున్నారని ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు పి. రాములు, ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు, డి. నారాయణ,పి. రామచంద్ర రెడ్డి, పార్లమెంట్ ప్రభాకర్ ఎల్ల అశోక్ రెడ్డి, కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మరియు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొనే ఈ సమావేశానికి బూత్ కమిటీ అధ్యక్షులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని పేర్కొన్నారు.

స్పీకర్ శ్రీపాద రావు కు ఘననివాళులు

టీ మీడియా, ఏప్రిల్ 13 గోదావరిఖని ప్రతినిధి:

స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు 25వ వర్ధంతి పురస్కరించుకొని, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో శనివారం స్వర్గీయ మాజీ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో సేవకుడిగా, నాయకుడిగా, కర్తకుడిగా, చెరగని ముద్ర వేసి ఆజాత శత్రువు మాజీ స్పీకర్ శ్రీపాదరావు, ప్రజల్లో ఒక్కడిగా, ప్రజల హృదయాల్లో దేవుడిగా మిగిలిన ఏకైక నాయకులు శ్రీపాదరావు ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలని, ఆదర్శవంతమైన జీవితాన్ని ఎందరికో మార్గదర్శకంగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తిత్వం కేవలం ఆయన సొంతమని శ్రీపాదరావు ఆశయాలను నేటి భవిష్యత్ తరాలకు వారి రాజకీయ వారసులైన ప్రస్తుత ఐటి, పరిశ్రమల శాఖ,శాసనసభ వ్యవహారాల శాఖ, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు తండ్రి బాటలోనే తనయుడు అనే మాదిరిగా ప్రజాసేవకై నిరంతరం కృషి చేస్తూ, రామగుండం నియోజకవర్గం లో వారిని ఆదర్శంగా తీసుకొని రామగుండం అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని, స్వర్గీయ శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తామని, ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి దివంగత నాయకులు కాక వారసులు గడ్డం వంశీకృష్ణ తో పాటు పాల్గొని పలువురికి అన్నదాన వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు, ఆయా విభాగాల అధ్యక్షులు, ప్రముఖ నాయకులతో పాటు కార్యకర్తలు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహానంది క్షేత్రంలో భక్తుల సందడి

టీ మీడియా, ఏప్రిల్ 13, మహానంది:

మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులతో సందడి నెలకొంది. శనివారం క్షేత్ర పరిసరాలు భక్త జనసంద్రంతో నిండిపోయింది. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులే కాక, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో మహానందికి తరలివచ్చారు. తెల్లవారుజామున నుండే భక్తులు కోనేరులలో పుణ్య స్నానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు స్వామి అమ్మవార్ల దర్శనం నిర్విరామంగా కొనసాగింది. క్షేత్ర పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడింది. వేసవి కాలం దృష్ట్యా ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ అధికారులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

డీకే అరుణమ్మ సమక్షంలో భాజపాలో చేరిక

టీ మీడియా, ఏప్రిల్ 13, వనపర్తి బ్యూరో :

ఆత్మకూరు పట్టణ కేంద్రంలో డీకే అరుణమ్మ సమక్షంలో భారతీయ జనతా పార్టీల చేరిన మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లబ్ దాస్ అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్ వల్లబ్ దాస్ లావణ్య వారి కుటుంబ సభ్యులు రానున్న రోజుల్లో డీకే అరుణమ్మను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పల్లె పల్లెకు భాజపా జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ గెలుపు కోసం...

రేవంత్ కొత్త స్టాటజీ

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో సీఎం రేవంత్ కు సఖ్యత కుదిరిందట. జిల్లాలో తన టీమ్ ఏర్పాటు కోసమే దిగ్గజనేతల మధ్య సమన్వయం కోసం స్వయంగా సీఎం రేవంత్ రంగంలోకి దిగారు. ఇంతకు ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో రేవంత్ రెడ్డి పట్టు సాధిస్తారా.. అనే చర్చనీయాంశంగా మారింది. కంచుకోటగా ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించింది. జిల్లాలో12 స్థానాలకు గాను 11 స్థానాలను కైవసం చేసుకొని పూర్వ వైభోవాన్ని చాటుకుంది. ఉమ్మడి జిల్లా నుంచి రాజకీయ ఉద్దండులు కుందూరు జానారెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి దామోదర్ రెడ్డిలు రాష్ట్ర కాంగ్రెస్ కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లాలో కాంగ్రెస్ లో వీరంతా ఎవరికి వారే వర్గాలుగా విడిపోయి ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు జిల్లా రాజకీయాల్లో పిసిసి అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి జోక్యాన్ని సీనియర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ తర్వాత చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలతో రేవంత్.. కోమటిరెడ్డి మధ్య సఖ్యత ఏర్పడింది. జిల్లా నేతలు కలిసికట్టుగా పనిచేసే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. ఉమ్మడి జిల్లా నుంచి రేవంత్ మంత్రి వర్గంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఉన్నారు. జిల్లాలోని రెండు ఎంపీ సిట్టింగ్ స్థానాలను కాపాడుకునేందుకు కాంగ్రెస్ దూకుడు పెంచింది.

అనుచరులకు టికెట్లు

నల్లగొండ జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాల టికెట్ల విషయంలోనూ రేవంత్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారు. సీనియర్ నేత జానారెడ్డి తనయుడు, తన సన్నిహితుడు రఘువీర్ రెడ్డికి నల్లగొండ ఎంపీ టికెట్ వచ్చింది. భువనగిరి ఎంపీ టికెట్ విషయంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ పెద్ద కసరత్తే చేసింది. తమకు గట్టిపట్టు ఉన్న భువనగిరి పార్లమెంటు టికెట్‌పై కోమటిరెడ్డి కుటుంబం గురి పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు చామల కిరణ్ రెడ్డి భువనగిరికి టికెట్ ను ఆశించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోదరుడు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి తనయుడు సూర్య పవన్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి కూడా భువనగిరి టికెట్ ను ఆశించారు. భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎంపిక ఢిల్లీ వేదికగా తీవ్